MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

TS-bPASS

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

శనివారం 25-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# తీగల వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి...

- మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి
- రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ అభివృద్ధిపై అవగాహన కల్పించాలి
- మున్నేరు కేబుల్ బ్రిడ్జ్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించి, భూ నిర్వాసితులకు కేటాయించే వెంచర్ అభివృద్ధి పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

8లో



## ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న

# మంఖల్ పారిశ్రామిక వాడ...!

- ఆయిల్ కంపెనీల నుండి వెలువడుతున్న కలుషిత విష రసాయనాలు
- దట్టమైన పొగతో వాతావరణాన్ని కలుషితం చేస్తున్న పలు కంపెనీలు
- కలుషితమైన నీరు రోడ్డు పై వదలడంతో దుర్వాసన తో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..?
- నిఘా వ్యవస్థ నిద్రిస్తే.... క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది.

9లో



# మునుగోడులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

- రైతులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలి
- జిల్లాలో మొట్టమొదటి కొనుగోలు కేంద్రం
- తూకం యంత్రం ద్వారా తూకం పరిశీలన
- సీసీఐ కొనుగోలు కేంద్రం సద్వినియోగం చేసుకోవాలి
- కచలాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

6లో



# అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన ఉప్పర్‌పల్లి శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం

**పాదయాత్రగా శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరిన స్వాములు**

**గండిపేట(క్రైం మిర్రర్):** అయ్యప్ప స్వామి నామస్మరణతో ఉప్పర్‌పల్లి దేవాలయం మారుమోగింది. ఉప్పర్‌పల్లి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్టాపన చేసిన ఐదు ఫీట్లు పంచలోహాలతో ప్రపంచలోనే అతి పెద్ద విగ్రహం. కిట్టు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధరించిన 35 మంది స్వాములు ఇరుముడికట్టుకోని శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనానికి పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి భక్తిగీతాలను ఆలపించారు. అనంతరం ఇరుముడికట్టుకోని శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనానికి పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా కిట్టు గురుస్వామి మాట్లాడుతూ ఉప్పర్‌పల్లిలో దేవాలయం ప్రతిష్టాపన చేసిన తరువాత పాదయాత్రగా శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనానికి వస్తామని మొక్కుకున్నట్లు తెలిపారు. తమ మొక్కులను తీర్చుకునేందుకు



పాదయాత్రగా తరలివెళ్తున్నామన్నారు. అయ్యప్ప స్వామి విగ్రహం ఐదు ఫీట్లు పంచలోహాలతో ప్రపంచంలోనే అతి పెద్ద విగ్రహం అని అన్నారు. ఈ అయ్యప్ప దేవాలయం గిన్నిస్ బుక్‌లో ఎక్కాలని తెలిపారు. పాదయాత్రగా శబరిమలై బయలుదేరిన వారిలో అయ్యప్ప స్వాములు, భక్తులు ఉన్నారు.



# తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారాలు చూపిస్తా

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రతినాయకుడు, కార్యకర్త బస్తీలు, కాలనీలలో పర్యటించి ప్రజా సమస్యలపై దృష్టిసారించాలని వాటిని తన దృష్టికి తీసుకువస్తే శాశ్వత పరిష్కారాలు చూపిస్తానని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ సూచించారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యపై శుక్రవారం నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా ప్రణాళిక రూపొందించి నిధులు మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. హైదర్షాకోట్, గంధంగూడ, బైరాగిగూడ రోడ్లు, డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో ఆయన సాధ్యమైనంత త్వరగా సమస్యకు శాశ్వత పరిష్కారాలు చూపిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ బోగల శ్రీనివాస్, రాంప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# ప్రజల్లో ఉంటూ ప్రజలకు సమస్యలు రాకుండా చూస్తున్నాం

**శ్రీనివాస సేవా సమితి వ్యవస్థాపక చైర్మన్ సాయిమాలిక్**

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడడం నాయకుల బాధ్యతగా భావించాలని శ్రీనివాస సేవా సమితి వ్యవస్థాపక చైర్మన్ సాయిమాలిక్ పేర్కొన్నారు. బుద్వేల్ రజక బస్తీలో డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ శిధిలావస్థకు చేరి విరిగిపోవడంతో ఆయన అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లి కొత్త మ్యాన్‌హోల్స్ వేయించేలా చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజక బస్తీలో బాక్స్ టైప్ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్‌పై కప్పులు పగిలిపోవడంతో వాహనాదారులకు, పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కొందరు ఇందులో పడి ప్రమాదాల బారినపడుతున్నారన్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎప్పుడు ప్రజల్లో ఉంటూ వారికి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు.



# ఆర్థిక సాయం అందజేసిన తెరటుపల్లి మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు మండలం గుండ్రపల్లి గ్రామ నివాసి కురుపాటి నగేష్ అకాల మరణం చెందడం జరిగింది. ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు కురుపాటి గణేష్ ద్వారా తెలుసుకున్న తెరటుపల్లి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వీరమల్ల శ్రీశైలం,కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి మానవతా హృదయంతో శుక్రవారం 10వేల రూపాయల ఆర్థిక సహాయం పంపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు కురుపాటి గణేష్, కాంగ్రెస్ పార్టీ గుండ్రపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కాసాల పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గుండ్రపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కురుపాటి శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎలవర్తి శ్రీను,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కురుపాటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కురుపాటి నరేష్,ఎలవర్తి సిద్దు,నక్క మహేందర్, కురుపాటి నాగేష్, కురుపాటి కృష్ణ,బుషిపాక చిన్న అంజయ్య, కురుపాటి వెంకన్న, ఎలవర్తి యాదయ్య.. తదితరులు పాల్గొన్నారు.

# పార్క్ స్థలం కబ్జా కాకుండా కాపాడండి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ అల్మాస్గూడ లోని న్యూ మధురాపురి కాలనీలో ప్రజా అవసరాల కోసం వదిలేసిన పబ్లిక్ స్థలాన్ని కొంత మంది అక్రమార్కులు కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవార్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. గతంలో మధురాపురి కాలనీ అమరావతి కాలనీకి సంబంధించి దాదాపు 8 నుండి పది ఎకరాల స్థలంలో లే అవుట్ చేసి ప్లాట్లు సేల్ చేయగా ఈ లే అవుట్ కి సంబంధించిన ల్యాండ్లో ఉన్న 800 చదరపు అడుగుల నీటి బావి స్థలాన్ని ఓపెన్ ప్లేస్ గా చూపెట్టిన స్థలాన్ని ప్రస్తుతం ఎవరో కొంతమంది భూకబ్జాదారులు వచ్చి మా కాలనీకి చెందాల్సిన పార్క్ స్థలాన్ని ఆక్రమించటానికి ప్రయత్నిస్తున్న పార్క్ స్థలాలని కాపాడతామని అదే విదంగా పార్క్ స్థలాన్ని అభివృద్ధి చేయించే బాధ్యత ప్రభుత్వానిదే అని ఈ విషయం కమీషనర్ తో మాట్లాడి కాలనీకి సంబందించిన స్థలాలను తక్షణం మున్సిపాలిటీ స్వాధీనం చేసుకొని పార్క్ స్థలాలు అభివృద్ధి అయ్యేలా తగిన చర్యలు చేపడతానని కెవెల్ఆర్ హామి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, న్యూ మధురా పురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నవీన్ రెడ్డి, సంతోష్ చారి, వంశీ తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.



# భూతరాజు రామయ్య దాతృత్వం మరవనిది



**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూరు పట్టణ పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రికి 2 ఎకరాల భూమిని దానం ఇచ్చిన భూతరాజు రామయ్య 44వ వర్ధంతిని శుక్రవారం ఆసుపత్రి ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా రామయ్య కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. భూతరాజు మురళి మాట్లాడుతూ.. పేద బడుగు బలహీన వర్గాలకు మెరుగైన వైద్యం అందాలని ఆకాంక్షించారు. ఆరోజు మతాత రామయ్య ఆసుపత్రి స్థలానికి సహకరించారని తెలిపారు.ఆసుపత్రి ఉన్నత కాలం ఆయన పేరు చిరస్మరణీయంగా ఉంటుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మాస రాజు,వెంకటేశం, యాదయ్య , రమేష్ , హేహన్ష్ రామకృష్ణ ,సునీత, స్రవంతి,సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్ ధర్నాను విజయవంతం చేయండి

- పలు బీసీ సంఘాల నాయకులకు ఆహ్వానం పలికిన జేఏసీ నాయకులు
- యాదాద్రి భువనగిరి బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా కన్వీనర్ శాంతికుమార్



**చౌటుప్పల్, అక్టోబర్ 23, (క్రైమ్ మిర్రర్):** ఈనెల 24న హైదరాబాద్ ఇందిరాపార్క్??లో చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా కన్వీనర్ శాంతికుమార్ అన్నారు. గురువారం చౌటుప్పల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో శాంతికుమార్ మాట్లాడుతూ.. బీసీ సాధన సమితి పిలుపుమేరకు కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన వాగ్దానం మేరకు బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం రెండు వేర్వేరు బిల్లులను ఆమోదించి గవర్నర్‌కు పంపగా దాన్ని కేంద్రానికి పంపడం జరిగిందన్నారు. అక్కడ ఆ రెండు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ఈలోపు రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ కేవలం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించడానికి ప్రత్యేకంగా పరుచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును ఆమోదించి గవర్నర్‌కు పంపగా దాన్ని ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టడం జరిగిందన్నారు. చివరగా జీవో తీసుకొచ్చి ఎన్నికలను 42 శాతం రిజర్వేషన్లతో నిర్వహించాలని ప్రయత్నించగా హైకోర్టులో కేసువేసి అడ్డు కోవడమైందన్నారు. ఈ క్రమంలో విద్యా, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు సాధించడానికి ఏకైక పరిష్కారం ఉద్యమమేనని నిర్ణయానికొచ్చిన బీసీ ఐఫ్ వ్యవస్థాపకులు చిరంజీవులు, చీఫ్ జస్టిస్ ఈశ్వరయ్య, బాలరాజ్‌గౌడ్, డాక్టర్ విశారదన్‌తో కలిసి 42 శాతం రిజర్వేషన్ల సాధన సమితిని స్థాపించి 24న ఇందిరాపార్క్ వద్ద ఒకరోజు మహాధర్నా చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ ధర్నాను బీసీ సమాజమంతా విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు చిలుకల శ్రీనివాస్ యాదవ్, జిల్లా జేఏసీ నాయకులు గాలయ్య, సందీప్, గిరి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతను పెంపొందించి శాంతిని నెలకొల్పే నిలయాలే ఆలయాలు


- కానుగుబావి తండాలో ఘనంగా శ్రీ తుల్జాభవానీ మాత విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం
- పాల్గొన్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- దేవాలయ అభివృద్ధికి రూ.3 లక్షల సహకారం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** ఆధ్యాత్మికను పెంపొందించి మానసిక ప్రశాంతతను నెలకొల్పే నిలయాలే ఆలయాలని గ్రామీణ ప్రాంతాల్లోని ఆలయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల పరిధిలోని కానుగుబావి తండాలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ తుల్జా భవాని మాత అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలు చరిత్రకు ఆనవాళ్ళని ఆలయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని సూచించారు గ్రామీణ ప్రాంతాల్లోని పురాతన ఆలయాలు కనుమరుగవకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి రూ.3 లక్షల సహకారం అందించడం జరిగిందని, మొదటి విడతగా ఆలయ నిర్మాణానికి రూ.ఒక లక్ష అందించడంతో పాటు రెండో విడతగా ఆలయానికి రూ.2 లక్షలతో పెయింటింగ్ పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఆలయ అభివృద్ధిలో తనను భాగస్వామ్యం చేసినందుకు ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. తండాలో తుల్జా భవానీ మాత దేవాలయ నిర్మాణానికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని అడిగిన వెంటనే స్పందించి ఆలయ అభివృద్ధికి రూ.3 లక్షలు సహకారం అందించారని, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ఎల్లపుడు రుణపడి ఉంటామని తండావాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భిక్య నాయక్, మాజీ ఉప సర్పంచ్ పాండునాయక్, ఆలయ కమిటీ సభ్యులు బిచ్య నాయక్, నర్సింగ్, లక్ష్మణ్, నరేష్, జన్య, రాజు, దేవులగ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ సీటును సాధించిన నలుగురుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన

- ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్



**యాదాద్రి భువనగిరి,అక్టోబర్ 24(క్రైమ్ మిర్రర్):** ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎంబిబిఎస్ లో ర్యాంకు సాధించి పై చదువులకు పేదరికం వల్ల ఆటంకం ఏర్పడిన చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన ఎర్ర మధుశ్రీ,కి 50,000 యాభై వేల రూపాయలు,మర్రిగూడం మండల కేంద్రానికి చెందిన ఈద గిరి,కి 50,000 వేల రూపాయలు,కొండ మల్లేపల్లి మండలం ఎస్సి కాలనీ కి చెందిన అందుగుల తేజశ్రీ,అందుగుల ప్రవల్లిక,ల కు 50,000 వేల రూపాయలు ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్,భాస్కర్ సూచన మేరకు డైరెక్టర్ అశోక్,చేతులమీదుగా మొత్తం 1,50,000 లక్షా యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు.మునుముందు వారి ఎంబిబిఎస్ చదువుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్తులు,అభిమానులు, తదితరులు,పాల్గొన్నారు.



# పలు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

**చౌటుప్పల్, అక్టోబర్ 23, (క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ మండల పరిధిలోని దండు మల్కాపురం, అల్లాపురం, ఎనగంటి తండా, దేవలమ్మ నాగారం, మసీదుగూడెం గ్రామాలలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అలివేలు, జంగారెడ్డి, రవీందర్, ఏపిఎమ్ యాదయ్య, సీసీ లు నరసింహ, కల్పన, మునుగోడు కాంగ్రెస్ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, పలువురు అధికారులు, రైతులు, నాయకులు, ఐకెపి, మహిళా సంఘాల మహిళలు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్యుల గూడెంలో మడేలేశ్వర స్వామి ఊరేగింపులో పాల్గొన్న సర్దార్ గోపి రజక

- ఊరూరా ఆలయాలు నిర్మించాలన్న గూడెపు నాగలింగం

**చిలుకూరు, అక్టోబర్ 24(క్రైమ్ మిర్రర్):** సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం ఆచార్యులగూడెం గ్రామంలో శ్రీ మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా శు క్రవారం విగ్రహాల ఊరేగింపు కార్యక్రమానికి గ్రామ అధ్యక్షులు పొరెల్లి సోమశేఖర్ ఆహ్వానం మేరకు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా అధ్యక్షులు గూడెపు నాగలింగం, జిల్లా యూత్ అధ్యక్షులు ఉల్లెంగుల వెంకటేశ్వర్లు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమ్రాజు ఆంజనేయులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ గోపి రజక మాట్లాడుతూ ప్రతి గ్రామంలో శ్రీ మడేలేశ్వర స్వామి ఆలయాలు నిర్మించాలని కోరారు. శ్రీ మడేలేశ్వర స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో పిల్లాపాపలతో, విద్యాబుద్ధులతో నిండు నూరేళ్ళు జీవించాలని భగవంతున్ని కోరుకున్నారు. ఊరేగింపులో గ్రామ రజక సంఘం నాయకులు ,ఆలయ కమిటీ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## బంజారాల ఆరాధ్య దైవం తుల్జా భవాని: దశరథ్ నాయక్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** బంజారాల ఆరాధ్య దైవం తుల్జా భవాని మాత అని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తండాలో నూతనంగా నిర్మించిన తుల్జా భవాని ఆలయంలో తుల్జామాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో వేద పారాయణం, మండప పూజ, ప్రధాన హోమాలు నిర్వహించారు. మంగళ నీరాజనాలతో గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున విగ్రహ ప్రతిష్టను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోజ్య మహారాజ్, మాజీ సర్పంచులు భిక్య నాయక్, హరిచంద్ నాయక్, రాములు నాయక్, డైరెక్టర్ సేవ్య నాయక్, నాయకులు పాండు నాయక్, శంకర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, రాజు నాయక్, శీను నాయక్, టిక్ లాల్ నాయక్, నరేష్ నాయక్, జాన్యా నాయక్, రూప్ సింగ్ నాయక్, శీను నాయక్, అంజి, రాజు, రవి, రెడ్యా, బిచ్యా, హరియా, జగన్, చందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మణికంఠ స్టీల్ ట్రేడర్స్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యేనేనావత్ బాలు నాయక్...

**దేవరకొండ టౌన్ అక్టోబర్ 24. క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డు వద్ద మాజీ జడ్పీటీసీ మారుపాకల అరుణ సురేష్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన మణికంఠ స్టీల్ ట్రేడర్స్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ హాజరై, స్టీల్ ట్రేడర్స్ షాప్ ను ప్రారంభించి, షాప్ యజమానికి అరుణ సురేష్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు..అనంతరం ఎమ్మెల్యే ని షాప్ యాజమాని సురేష్ గౌడ్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కో కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్,ఆంధ్ర రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## మణికంఠ స్టీల్ ట్రేడర్స్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యేనేనావత్ బాలు నాయక్...

**దేవరకొండ టౌన్ అక్టోబర్ 24. క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డు వద్ద మాజీ జడ్పీటీసీ మారుపాకల అరుణ సురేష్ గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన మణికంఠ స్టీల్ ట్రేడర్స్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ హాజరై, స్టీల్ ట్రేడర్స్ షాప్ ను ప్రారంభించి, షాప్ యజమానికి అరుణ సురేష్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు..అనంతరం ఎమ్మెల్యే ని షాప్ యాజమాని సురేష్ గౌడ్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కో కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్,ఆంధ్ర రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## గోవధ నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చెయ్యాలి.గోరక్షకులకు భద్రత కల్పించాలి...!

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..



**క్రైమ్ మిర్రర్)జగిత్యాల జిల్లా బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో గోసంరక్షణ చేయాలని గోసంరక్షకులకు భద్రత కల్పించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొమ్ము రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుగ్గారం మండల కేంద్రంలో సాంబశివ ఆలయ ఆవరణలో ప్రారంభించిన అగస్త్య కామధేను గోశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన తర్వాత ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో ఎంఐఎం గుండాల ఆగడాలు ఎక్కువ అయ్యాయని ప్రభుత్వ అండతో గోరక్షకులపై దాడులు ఎక్కువ అయ్యాయని అన్నారు.గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన రోశయ్య,కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ అందరూ మాముందు మోకరిల్లారని గతంలో ఓవైసీ సోదరులు చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని అన్నారు.పోలీసును పట్టుకొని చంపిన రియాజ్ ను 24 గంటల్లో పట్టుకున్న పోలీసులు అక్రమ తుపాకీతో గోరక్షకున్ని కాల్చిన ఇబ్రహీంను ఎందుకు పట్టుకోలేక పోయారని ఇక్కడ గాయపడ్డ బాధితుడు హిందువు కాబట్టి పట్టుకోలేదా అని ప్రశ్నించారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు కొరవడ్డాయని దీనికి నైతిక బాధ్యత వహిస్తూ హోమ్ శాఖ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఒకపక్క రాష్ట్రంలో ఉన్న రౌడీ షీటర్లు అందరూ %ఎతీం% కాంగ్రెస్ పార్టీలలో చేరితే మరికొందరు రౌడీ షీటర్లు సోనూ సింగ్ లాంటి గోరక్షకుల మీద దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారికి పరోక్షంగా ప్రభుత్వం సహకరిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గోశాల వ్యవస్థాపకులు అగస్త్య మహారాజ్. ధర్మపురి పట్టణ బిజెపి అధ్యక్షులు గాజు భాస్కర్. తిరుమందాస్ సత్యనారాయణ,మనోజ్, సుంకం ప్రశాంత్. సూరజ్. విలాసారపు పోచారాజు. శివకుమార్. సుంకం తిరుపతి. జగదల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి నియోజకవర్గ ఇన్చార్జిగా సీమల రమేష్..

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** షాద్ నగర్ నియోజకవర్గం జాగృతి ఇన్చార్జిగా మండల పరిధిలోని కాకునూరు గ్రామానికి చెందిన సీమల రమేష్ కుర్మను నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నియామక పత్రాన్ని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా హైదరాబాదులో అందజేసినట్లు ఆయన తెలిపారు. తన పైన నమ్మకంతో నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పజెప్పడం పట్ల కవితకు ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలో జాగృతిని బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.



## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కుంభం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రములోని రైతు వేదిక ప్రాంగణంలో 59 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల ఆడపడుచుల తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే కానుకను తల్లిదండ్రులకు సహాయపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆర్డీవో శేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు దానయ్య మండల తహసిల్దార్ దశరథ ఎంపీడీవో జలంధర్ రెడ్డి మండల సీనియర్ నాయకులు బత్తిని లింగయ్య బత్తిని సహదేవు పల్సం సతీష్ చెరుకు శివయ్య గౌడ్ బద్దం సంజీవరెడ్డి కాసుల వెంకన్న కొండూరు భాస్కర్ కొండూరు సాయి తదితరులు పాల్గొన్నారు.






# పంచరామ క్షేత్రాలకు దేవరకొండ నుండి ప్రత్యేక డీలక్స్ బస్సులు..

**దేవరకొండ ఆర్టిసి ఇన్చార్జి డిపో మేనేజర్ పడాల సైదులు....**

**దేవరకొండ టౌన్ అక్టోబర్ 24 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఎంతో పవిత్రమైన కార్తీక మాసం సందర్భాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ లోని పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక డీలక్స్ బస్సులు నడిపిస్తున్నట్లు ఇన్చార్జి డిపో మేనేజర్ పడాల సైదులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అమరావతి(అమరలింగేశ్వర స్వామి దేవాలయం), భీమవరం(సోమేశ్వర స్వామి దేవాలయం), పాలకొల్లు( క్షీర లింగేశ్వర స్వామి దేవాలయం), ద్రాక్షారామం( భీమేశ్వర స్వామి దేవాలయం), సామర్లకోట( భీమలింగేశ్వర స్వామి దేవాలయం) లను ఒకే రోజు దర్శించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా తిరుగు ప్రయాణంలో విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకునే అవకాశం ప్రత్యేకంగా కల్పించడం జరిగిందన్నారు. పెద్దలకు రూ.2200, పిల్లలకు రూ.1400 చార్జీలు వర్తిస్తాయని తెలిపారు. ఈనెల అక్టోబర్ 26, నవంబర్ 2, 9, 16 తేదీల్లో ప్రతి ఆదివారం రాత్రి 8 గంటలకు దేవరకొండ ఆర్టీసీ బస్ స్టేషన్ నుంచిస బస్ స్టేషన్ నుంచి బస్సులు బయలుదేరుతాయని తెలిపారు. కార్తీక మాసంలో పుణ్యక్షేత్రాలను దర్శించి పరమ శివుని ఆశీస్సులు పొందాలని కోరారు. మరియు తెలంగాణలోని పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు కూడా ప్రత్యేకంగా భక్తుల కోరిక మేరకు బస్సులు నడపనున్నట్లు తెలిపారు. బుకింగ్ కోసం 9949026631 9848847419 9666599890 9441340163 పై నంబర్ లను సంప్రదించాల్సిందిగా సూచించారు...

# కర్నూల్ బస్సు ప్రమాదం ఘటనపై దిగ్బ్రాంతి..

**తెలంగాణ హెూమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చినుకని శివప్రసాద్**



**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 24(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు కర్నూల్ శివారులోని చిన్నకుటేరు వద్ద అగ్ని ప్రమాదానికి గురై గురై ప్రయాణికులు సజీవ దహనమైన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలంగాణ హెూమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చినుకని శివప్రసాద్ పేర్కొన్నారు. ఘటన జరగటం దురదృష్టకరమని, మృతుల ఆత్మ శాంతికి చేకూరాలని ఘటనలో గాయపడిన ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# రోడ్డు మరమ్మత్తు చేయించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల కృష్ణారెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 24(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం నుంచి మేళ్లచెరువు కు వెళ్లే రోడ్డును, అక్కడి నుంచి నేళ్లాం పాడు గుట్టల పైభాగం వరకు, ఆటు నుంచి రాచకొండ లోని పెద్దమ్మ గుడి వరకు ఇటీవల వర్షానికి గుంతలు పడి నడవడానికి వీలులేని విధంగా రోడ్డును 12 కిలోమీటర్ల దూరం వరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల కృష్ణారెడ్డి. తన సొంత నిధులతో గత 15 రోజులుగా జెసిబి యంత్రంతో మరమ్మత్తులు చేయించాడు. రైతులు గిరిజనులు తమ వ్యవసాయ బావుల వద్దకు నడవడానికి వీలు లేకుండా మారిపోయిన ఈ రోడ్డును కృష్ణారెడ్డి ని కలిసి రోడ్డు మరమ్మత్తులు చేయించాలని అడగడంతో సొంత నిధులు కేటాయించి మరమ్మత్తు చేయించాడు. వాహనాలు వెళ్లే విధంగా రోడ్డును నిర్మాణం చేయించాడు. శుక్రవారం మరమ్మత్తులు చేసిన రోడ్డును చేలమల కృష్ణారెడ్డి స్వయంగా వచ్చి పరిశీలించాడు. రైతులను కలిసి మాట్లాడారు. రోడ్డు మరమ్మతులు చేయించినందుకు చలమల కృష్ణారెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



పార్టీ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల్ల యాదయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలివేరు నరసింహ, సినియర్ నాయకులు చెక్క నరసింహ, బైకని నరేందర్ యాదవ్, మినుగు గోపాల్, బిట్టు సత్యనారాయణ, చిలివేరు యాదయ్య, అబ్బరగొని వంశీ యాదవ్ నోముల నాగరాజు యాదవ్, వర్ధంలింగస్వామి, సిలువేరు వెంకటేష్, నరాల నర్సింహ, దుర్గం వెంకటయ్య, బిమనాయక్, ఎడ్ల నర్సింహ తదితరులు పాల్గొన్నారు

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శు క్రవారం మండల పరిధిలోని నెమలి కాల్వ పరిధిలో గల వెంకటేశ్వర శ్రీ సాయి జిన్నింగ్ మిల్లులో ప్రభుత్వ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి కేంద్రాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో అత్యధికంగా వరి పత్తి పంటలు సాగు చేస్తున్నారని అన్నారు, సాగునీటి వ్యవస్థకు పూర్తి సహకారం అందిస్తున్నామన్నారు సీసీఐ కొనుగోలు కేంద్రంలో ప్రవేట్ వ్యాపారులను ప్రోత్సహించవద్దని బయ్యరు మాత్రమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని కోరారు,రైతులు తమ పత్తిని సిసిఐ కేంద్రాలకు తెచ్చే ముందు తేమ శాతం 8 నుంచి 12 వరకు ఉండేలా చూసుకోవాలన్నారు. సిసిఐ కేంద్రాలలో పత్తి విక్రయించాలంటే తప్పనిసరిగా కిసాన్ ఆఫ్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని పేర్కొన్నారు సిసిఐ కేంద్రాలలో రైతులకు సరిపడా వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి



చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి డిస్టిక్ మార్కెటింగ్ ఆఫీసర్ సబిత తహసిల్దార్ దశరథ వ్యవసాయ అధికారిని అంజనీదేవి పత్తి మిల్లు పార్ట్నర్ సురేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ భుక్య భీమానాయక్ వైస్ చైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి మత్స్యగిరి గుట్ట చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి నాయకులు తుమ్మల యుగేందర్ రెడ్డి బద్దం సంజీవరెడ్డి బెలిదే నాగేశ్వర్ పల్సం సతీష్ గౌడ్ బత్తిని సహదేవ్ గౌడ్ మార్కెట్ సిబ్బంది నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్పందించిన కొడాల.. స్కూల్ కి వెళ్లే రహదారి శుభ్రం..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** మండలంలోని వట్టిపల్లి ప్రాథమికొన్నత పాఠశాలకు వెళ్లే మార్గం, చెట్లు, ముళ్ల పొదలతో ముసుకుపోవడంతో, అటుగా ఏదైనా వాహనం ఎదురైనా పక్కకు జరిగే పరిస్థితి లేకుండా పోయింది చిన్నారులకు. ఈ దృశ్యాన్ని గ్రామానికి చెందిన కుక్కల నరేష్ అనే యువకుడు, వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చెయ్యడంతో సమస్య అందరికి బహిర్గతం అయ్యింది.. అధికారులు అయినా పట్టించుకోకపోతారా అనే ఆలోచనలో, సేవా దృక్పధం కలిగిన కొడాల అల్వాల్ రెడ్డి సమస్యపై స్పందించారు. తాను అందుబాటులో లేనప్పటికి, వెంటనే జేసీబీ సహాయంతో రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన ముళ్ల పొదలను, పిచ్చి మొక్కలను తొలగించాడు. ప్రస్తుతం రోడ్డు పిల్లలు నడిచే విధంగా కావడంతో, గ్రామస్తులు అల్వాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న అల్వాల్ మరో సేవా కార్యక్రమాన్ని, తన ఖాతాలో వేసుకున్నారు. మొదటి నుండి ప్రజా సేవలో మునిగిపోయే కొడాల కుటుంబం, ఏదో ఒక రకంగా ప్రజలకు సేవలు అందిస్తూనే ఉన్నారు. గతంలో వట్టిపల్లికి బస్సులు వచ్చే ఈ



మార్గం, కొంతమేరకు చెట్లు మూసుకుపోగా, మరికొందరు కబ్జా చేసి రోడ్డును సన్నం చేశారు. వట్టిపల్లి నుండి మర్రిగూడకు వెళ్లే ఈ రోడ్డు, స్కూల్ దాటిన తరువాత ఇరుకుగా మారింది.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్..!

- చివరి ధాన్యపు గింజ వరకు కొంటాం..
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి పేద రైతుల అభివృద్ధికి ఎల్లప్పుడు సహకరిస్తూ రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న,వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారుల మాటలు నమ్మి మోసపోకూడదనే సంకల్పంతోనే ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామన్నారు. నాణ్యత గల పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్ముకోవాలని రైతులకు సూచించారు.రైతులు తొందరపడి దళారుల మాటలు నమ్మి బయట అమ్మి మోసపోవద్దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ను వారం రోజుల లోపల వారి ఖాతాల్లో జమ చేస్తామన్నారు. రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు కొంటామని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని



కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వై స్ చైర్మన్ బాబర్ ఖాన్, సింగిల్ విండో చైర్మన్ జగదీశ్వర్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భాస్కర్ గౌడ్, కరుణాకర్,మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి,ఏవో శిరీష,ఎంపీఓ కిష్టయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, నాయకులు జగదీశ్వర్,శ్రీధర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి,అనసూయమ్మ, రాణి, గిరియాదవ్, కోడూరు రాములు,పర్వతాలు,పాండు,నాగేశ్వర్, మఠం శేఖర్,ప్రేమ్ కుమార్ గౌడ్, ప్రకాష్ గౌడ్, గ్యార సురేష్,పల్లాటి కృష్ణయ్య,రాజేందర్ రెడ్డి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మునుగోడులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని పత్తి రైతులు పత్తిని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విజ్ఞప్తి చేశారు. మునుగోడు మండల కేంద్రంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బాలాజీ కాటన్ ఇండస్ట్రీస్ లో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు, మిల్లర్లతో ముఖాముఖి మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా పత్తిని కొనుగోలు చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, డిసిసిబి చైర్మన్లు పత్తి తేమ శాతాన్ని పరిశీలించారు. అంతేకాక తూకం యంత్రం ద్వారా తూకాన్ని పరీక్షించారు .తేమ 8 నుండి 12 శాతం లోపు ఉండేవిధంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కలెక్టర్ రైతులకు చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మునుగోడు పత్తి కొనుగోలు కేంద్రం అతి ముఖ్యమైందని,ఎల్ 1 సెంటర్ గా ఉన్న ఈ కేంద్రంలో గతంలో రైతులు ఇతర జిల్లాల నుండి పత్తిని తీసుకు వచ్చే వారని, అప్పుడు జిల్లా రైతులు పత్తిని అమ్మడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ,ఈ సంవత్సరం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్తగా కిసాన్ కపాస్ యాప్ ను ఏర్పాటు చేసిందని, ఈ యాప్ ద్వారా ముందుగా స్లాట్ బుక్ చేసుకున్న రైతుల పత్తి సరైన తేమ శాతంతో ,నాణ్యతా ప్రమాణాలతో ఉంటే అదేరోజు కొనుగోలు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఒక సీజన్లో రైతు మూడు సార్లు స్లాట్ బుక్ చేసుకోవచ్చని, ఒకవేళ ఏదైనా కారణం చేత బుక్ చేసుకున్న స్లాట్ ను క్యాన్సల్ చేసుకోవచ్చని ,ఆ స్లాట్ అలాగే ఉంటుందని స్పష్టం చేశారు. మునుగోడు కేంద్రంలో 19000 మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేసే సామర్థ్యం ఉన్నందున చుట్టుపక్కల రైతులకు పత్తి అమ్మకంలో ఎలాంటి ఇబ్బందులేదని చెప్పారు. ఈ రెండు మూడు రోజులు రైతులెవరు స్లాట్ ను బుక్ చేసుకోవద్దని, వర్షాలు తగ్గిన తర్వాత స్లాట్ బుక్ చేసుకోవాలని,పత్తిని బాగా ఆరబెట్టి తీసుకురావాలన్నారు. ఒకవేళ వర్షంలో స్లాట్ బుక్ చేసుకుని వస్తే తేమ ఎక్కువగా ఉంటే తిప్పి పంపే అవకాశం ఉంటుందని, ఈ విషయంలో రైతులు పూర్తిగా సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేడు రైతుల కళ్లలో ఆనందం కనిపిస్తుందనీ ప్రతి పత్తి రైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, పత్తి తడి లేకుండా శుభ్రంగ ఉంచుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ,కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారి బాలాజీ నింజె, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపి కృష్ణ,ఎంపిడిఓ గంగుల యుగంధర్ రెడ్డి,ఇంచార్జీ తహశీల్దార్ నరేష్, సీఐ ఆదిరెడ్డి,,మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి,ఎస్సై ఇరుగు రవి కుమార్ అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మునుగోడు మండలం, కచలాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం, అమ్మిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, రైతులు కొనుగోలు కేంద్రం వద్దే ఉండి ధాన్యాన్ని టార్పాలిన్లతో కప్పి ఉంచాలని చెప్పారు.




# జైభీమ్ యూత్ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని మిర్యాల గ్రామంలోని జైభీమ్ యూత్ సంఘం నూతన కార్యవర్గంను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యూత్ అధ్యక్షులుగా ఇరుగు వెంకటేష్,ప్రధాన కార్యదర్శిగా ఇరుగు నగేష్, ఉపాధ్యక్షులుగా నాయకపు నాగరాజు,గౌరవ సలహాదారులుగా మహంకాళి శ్రవణ్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఇరుగు వినయ్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఇరుగు వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి, నిరుపేదలకు ఆపద సమయంలో అండగా ఉండి చేయూత అందిస్తామని అన్నారు.

# టీ స్టాల్ మాస్టర్‌కి రావాల్సిన వేతనం ఇప్పించిన

- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కూకట్ పల్లి, అక్టోబర్ 24 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం మణికొండ ఏరియా అల్కాపురి కాలనీలో"టీ స్టాల్" లో దినేష్ షేక్స్ హబ్ టీ స్టాల్ మాస్టర్ దినేష్ ఒక సంవత్సరం నుంచి ఓనర్ నాయుడు దగ్గర టీ స్టాల్ లో పనిచేసేవారు. టీ స్టాల్ ఓనర్ నాయుడు రెండు నెలల వేతనం ఇవ్వాల్సి ఉండగా అతనికి ఇవ్వకుండా ఎలాంటి చెప్పకుండా టీ స్టాల్ నుంచి తీసివేశారు. ఓనర్ నాయుడుని ఎన్నిసార్లు రావాల్సిన వేతనం అడిగినా అతని పట్ల నిర్లక్ష్యం వహిస్తూ అతనిని వేతనం ఇవ్వకుండా పంపించేవారు. కార్మికులకు ఎవరైతే మనకు న్యాయం చేస్తారు అని తెలుసుకొని తెలిసిన మిత్రుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారని తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని వెంటనే అతని కార్యాలయం వద్దకు వెళ్లి అతనికి జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నాడు. వెంటనే స్పందించిన రవి హుటాహుటిన టీ స్టాల్ ఓనర్ నాయుడు దగ్గరికి వెళ్లి దినేష్ కి రావలసిన ఫిబ్రవరి, మార్చ్ రెండు నెలల వేతనం మొత్తం 30 వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి వెంటనే టీ స్టాల్ మాస్టర్ దినేష్ కి ఇప్పించారు. టీ స్టాల్ మాస్టర్ దినేష్ షేక్స్ హబ్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.



# నిబంధనలు పాటించి ధాన్యం విక్రయించాలి : కుంభం శ్రీనివాస్ రెడ్డి

**ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు..మునుగోడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పిపిసి సెంటర్ కచలాపురం, ఉకొండి ,ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిసిసిబి చేర్మేన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి రైతులతో కలిసి ప్రారంభించినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలలో దాన్యం అమ్ముకొవాలని దళారులకు అమ్ముకొని మోసపోవద్దు అని అన్నారు. అకాల వర్షానికి ధాన్యము తడవ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అలాగే రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే దాన్యం తేమ శాతం 17% ఉండే విధంగా తాలు,మట్టి,పెళ్లా లేకుండా శుభ్రంగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వమిచ్చే మద్దతు ధర గ్రేడ్ " ఏ " 2389 రూపాయలు సాధారణ 2369 రూపాయలు మరియు సన్న వరి ధాన్యానికి 500 రూపాలు బోనస్ అందిస్తుందని అన్నారు.అవకాశాన్ని రైతులు వినియెగించుకోవాలని తెలిపారు. రైతులు నిబంధనలను పాటించి ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ చేర్మేన్ దోటి నారాయణ, మార్కెట్ డైరెక్ట్ కుంభం చెన్నారెడ్డి , హైమద్, అగ్రికల్చర్ ఏవో పద్మజ, సంఘ డైరెక్టర్లు ఉప్పునుతుల రమేష్, మార్తా మోహన్ రెడ్డి, మేకల మల్లయ్య, సింగం వెంకన్న, జిట్టగోని యాదయ్య, ఏఈఓ నికిల్, సంఘ కార్యదర్శి సుఖేందర్, అశోక్ రెడ్డి, దుబ్బ పురుషోత్తం, స్వామీనాధ్ లింగస్వామి, చంద్రశేఖర్, భీమనపల్లి సైదులు, జాల వెంకటేశ్వర్లు, గురుజ రామచంద్రం, కొండకింది రామ్ రెడ్డి, మేడి యాదయ్య, నడిపల్లి యాదగిరి, మాదగోని దేవలోకం, బీమగోని స్వామి, బీమగోని ముత్యాలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తు సకాలంలో పూర్తి చేయిస్తున్నాం

**మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.ధనుంజయ్**



**గండిపేట(క్రైం మిర్రర్):** అభివృద్ధి పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా సకాలంలో పూర్తి చేసి ప్రజలకు నాలుగు కాలాల పాటు అభివృద్ధి పనులు ఉపయోగపడేలా చూడడం జరుగుతుందని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్.ధనుంజయ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ గగన్‌పహాడ్‌లో శుక్రవారం సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గాలు చూపిస్తున్నామన్నారు. సమస్యపై దృష్టిసారించి ఆయన వెనువెంటనే నిధులు మంజూరు చేయించి పనులను ప్రారంభిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భరత్, యూత్ క్లబ్ నాయకులు బి.లక్ష్మణ్, ఈ.యాదయ్య, ఎల్లయ్య, జోగిశేఖర్, రత్నం, జై, శివ, శ్రీనివాస్, ఆనంద్, చిన్న, వినయ్, నరేందర్, దయానంద్, అజయ్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

**మీర్ పేట్ కార్పొరేషన్ 16వ డివిజన్ పాశ్ కాలనీకి చెందిన మన్నేంకొండ, మరియు దాసరి రాజు కూతురు చిన్నారి వేదశ్రీ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోవడంతో వారి ఆసుపత్రి ఖర్చులను రిలీఫ్ ఫండ్ ద్వార ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ దరఖాస్తుతో మంజూరైన 40500, 19000 రూపాయల చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేయడం జరిగింది - ( బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**



# నాలెడ్జ్ మేనేజ్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన




**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. రాజేంద్రనగర్ లోని సెంట్రల్ లైబ్రరీ ప్రాంగణంలోరెండు రోజుల పాటు నిర్వహించే ఈ పుస్తక ప్రదర్శనను విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి ఈ సిహెచ్ విద్యాసాగర్ ప్రారంభించారు. హైదరాబాద్, ఢిల్లీ లకు చెందిన 8 పబ్లికేషన్స్ ఇక్కడ స్టాల్ లు ఏర్పాటు చేశారు. వివిధ స్టాల్లో ప్రదర్శనకు ఉంచిన పుస్తకాలను రిజిస్ట్రార్ తో పాటు, విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు పరిశీలించి యూనివర్సిటీ లైబ్రరీ లో కొనుగోలుకోసం ప్రతిపాదించారు. విశ్వవిద్యాలయం లైబ్రేరియన్ డా వివేకవర్ధన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ లైబ్రరీ సైన్స్ డా ఎన్ పి రవికుమార్ పర్యవేక్షణలో ఈ పుస్తక ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. మొదటి రోజు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ప్రదర్శనను సందర్శించారు.





# ఘనంగా పిడికిటి గోపాల్ చౌదరి, మొహమ్మద్ సలీముద్దీన్ ల జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**

**కూకట్ పల్లి, అక్టోబర్ 24 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి, కూకట్ పల్లి నియోజకవర్గ యువజన అధ్యక్షుడు మొహమ్మద్ సలీముద్దీన్ ల జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా జరిగాయి. టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గోపాల్ చౌదరిని, సలీం లను ఆశీర్వదించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడే నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, ఫణి కుమార్, నలిని కాంత్, కిట్టు, శివ చౌదరి, కామినేని వాసు, హరి ప్రసాద్ నాయుడు, సోను, శ్రావణ్, రాజుముదిరాజ్, కళ్యాణ్, నజీర్, అబ్దుల్లా, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏ జే ఆర్ ఫౌండేషన్ సహకారంతో ఆర్థిక సహాయం అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన మచ్చ నాగస్వామి అనారోగ్యంతో మరణించారు అని, సమాచారం తెలిసిన వెంటనే వారి కుటుంబ సభ్యులకి ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఏలిమినేటి జంగారెడ్డి 5000/ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో,మొగిలి పాక బిఆర్ఎస్ మాజీ ఎంపిటిసి రమేష్, ఇక్కుర్తి బిక్షపతి, మచ్చ స్వామి, మచ్చ రమేష్, మచ్చ బిక్షపతి, కృష్ణ, శంకర్,గ్రామ పెద్దలు యువత తదితరులు, పాల్గొన్నారు.





# కెఎం గ్రాండ్ హోటల్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్..

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య
- హాజరైన యాదగిరిగుట్ట ఏసిపి శ్రీనివాస్ నాయుడు

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో శుక్రవారం రోజు ఉదయం 11 గంటల 30 నిమిషాలకు కె ఎం గ్రాండ్ హోటల్ ను ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య రిబ్బన్ కట్ చేసి హోటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ యజమాన్యం ఆరె వెంకటేష్ , జర్నలిస్టు రాష్ట్ర నాయకులు గుండు ముత్తయ్య గౌడ్ , వడాయిగూడెం మాజీ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ , పిఎన్ కృష్ణ గౌడ్ లు ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్యకు ఘన స్వాగతం పలికారు. అనంతరం హోటల్లోని మినీ ఫంక్షన్ హాల్ కు గుమ్మడి కాయ కొట్టి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ ప్రారంభానికి విచ్చేసిన ప్రతి అతిధికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తెలంగాణ తిరుమల తిరుపతిగా ప్రసిద్ధిగాంచుతున్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు సుచి రుచికరమైన టిఫిన్ భోజనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్ , వడాయిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ రాసాల అమృత నరసింహ యాదవ్ , రాజ్ గోపాల పేట మాజీ సర్పంచ్ ఎల్ల రాజేంద్ర , మర్యాల మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ , వడాయిగూడెం బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్ , దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు బబ్బురి సుమన్ (డుమ్ము) , ప్రధాన కార్యదర్శి నీలాంజనేయులు గౌడ్ , సీఈఓ నోముల నరసింహ యాదవ్ , బిఆర్ఎస్ నాయకులు కోల సందీప్ , గుండు రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం లో మరో 150 బీఎస్సీ అగ్రికల్చర్ సీట్లు

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధి లో ఈ ఏడాది నుంచి బీ ఎస్సీ(ఆనర్స్ ) అగ్రికల్చర్ కోర్సు లో మరో 150 సీట్లు అందుబాటులోకి రానున్నాయని ఉప కులపతి అల్దాస్ జానయ్య ప్రకటించారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం పీజేటీఏయూ కి మూడు నూతన వ్యవసాయ కళాశాలలని మంజూరు చేసిందని ఆయన తెలిపారు. హుజూర్ నగర్ లో ఏర్పాటు కానున్న కళాశాలలో 30 సీట్లు, కొడంగల్ లో రానున్న కళాశాలలో 30 సీట్లు, నిజామాబాద్ లో ఏర్పాటు కానున్న కళాశాలలో 30 సీట్లు అందుబాటులోకి రానున్నాయని జానయ్య వివరించారు. ఇప్పటికే ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకి ఈ సీట్ల భర్తీ కి త్వరలో ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు జానయ్య వివరించారు. మరో వైపు మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణా వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సొసైటీ ఆర్థిక సహకారం తో TG EAPCET -2025 లో అర్హత సాధించిన వెనుక బడిన తరగతుల విద్యార్థులకి బీఎస్సీ అగ్రికల్చర్ లో మరో 60 సీట్ల ని ఈ విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు జానయ్య పేర్కొన్నారు.




# మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో తెలంగాణ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ప్రారంభం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాంటీన్లను రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ప్రారంభించారు. ఆరాంఘర్ బస్టాప్, కాటేదాన్ సిటిజన్ కాంటా వద్ద వీటిని రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంగా ఆయన అల్పాహారం వడ్డించి వారితో కలిసి బ్రేక్‌పాస్ట్ చేశారు. ఆయన మాట్లాడుతూ నగరంలో ఇలాంటి ఇందిరమ్మ కాంటీన్లు ప్రారంభించడం పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. బయట హోటల్స్‌లో ఐదు రూపాయలకు ఛాయ్ కూడా వస్తలేదన్నారు. ఇందిరమ్మ క్యాంటీన్‌ల ద్వారా ఉదయం అందించే అల్పాహారం, మధ్యాహ్నం భోజనంతో హైదరాబాద్‌లో పేదలు, అడ్డా కూలీలు, ఆటో డ్రై వర్లు, చిరు వ్యాపారులు, నిరుద్యోగులకు ఎంతో ప్రయోజనం కలగనుందన్నారు. ఈ క్యాంటీన్లలో ప్రతి రోజూ ఉదయం అల్పాహారం అందించబడుతుందని ఈ క్యాంటీన్లు హరే రామ హరే కష్ణ ట్రస్ట్ వారి సహకారంతో నిర్వహించబడుతున్నాయన్నారు. మహిళా స్వయం సహాయక బందాలకు ఉపాధి కల్పించడంలో, ప్రజలకు తక్కువ ధరలో ఆహారం అందించడంలో ఈ క్యాంటీన్లు కీలక పాత్ర పోషించనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు ఎన్.ధనుంజయ్, సరికొండ వెంకటేష్, మస్నా వెంకటేష్ నేత, కాశీగారి యాదగిరి నేత, బొల్లా వెంకటేష్ నేత, ఓంప్రకాష్, కళ్లెం లక్ష్మారెడ్డి, బస శ్రీనివాస్ నేత, శ్రీనివాస్ రెడ్డి, గట్టయ్య, పడమటి శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గోపి, బాబురావు, అనిల్, జగదీష్, శ్రీనివాస్, రాము నేత, యంజాల శేఖర్ నేత, ప్రవీణ్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తీగల వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్) అక్టోబర్ 24** ఖమ్మం మున్నేరు నదిపై చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం నగరంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, కాల్వొడ్డు తీగల వంతెన పనులు, మున్నేరు భూనిర్వాసితుల కోసం ఏర్పాటు చేస్తున్న లేఔట్ వెంచర్ పురోగతి పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం రిటైనింగ్ వాల్ భూనిర్వాసితులకు ఇచ్చే ప్రత్యామ్నాయ భూమి లేఔట్ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నిపుణుల కమిటీ చేసిన డిజైన్ ల ప్రకారం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పని జరగాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ఏజెన్సీ అదనపు బృందాలు ఏర్పాటు చేసి పనులు చేయాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు, నిర్వాసితులకు అందించే 125 ఎకరాల ప్రత్యామ్నాయ భూముల లేఔట్ వెంచర్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, వెంచర్ కు 100 మీటర్ల ప్రధాన రహదారి, 40 మీటర్ల చొప్పున అంతర్గత రహదారి, నగరంకు సులుభతరం చేసే విధంగా అదనంగా ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, ప్రత్యేకంగా కల్పించే వసతులతో ఒక ప్రత్యేక వెంచర్ తో భూమి విలువ పెరిగి చుట్టు ప్రక్కల విస్తృతంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అందించే భూములలో లేఔట్ అభివృద్ధి అంతర్గత రోడ్లు, కనెక్టివిటీ అంశాలు ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు. ఖమ్మం నగరంలో మున్నేరుపై నిర్మించే కేబుల్ బ్రిడ్జి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, నిర్ణీత గడువు లోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చే విధంగా నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. తీగల వంతెన నిర్మాణం వల్ల ఎవరు కూడా నష్ట పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్%డ%బీ ఎస్ఇ యాకుబ్, ఇఇ పవార్, ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహసీల్దార్లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.

# మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

**కోదాడ అక్టోబర్ 24 క్రైమ్ మిర్రర్:** కోదాడ: శుక్రవారం స్థానిక తేజ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ఎంఎస్ విద్యాసంస్థల చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి ఎమ్మెస్ విద్యాసంస్థల సీఈవో ఎస్ఎస్ రావు లు శుక్రవారం మెగా జాబు మేళ పోస్టర్లను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో భారీ నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖా మంత్రి నలమాద ఉత్తం కుమార్ రెడ్డి మరియు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహకారం తో సింగరేణి కాలరీస్ మరియు తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ వారి సౌజన్యం తో హుజూర్నగర్ పట్టణంలో అక్టోబర్ 25 26 తారీకులలో 150 పైగా ప్రైవేట్ సంస్థలు 5000 ఉద్యోగాల భర్తీ చేసే జాబు మేళ కార్యక్రమంను నిర్వహిస్తున్నారని ఇలాంటి కార్యక్రమాన్ని కోదాడ హుజూర్ నగర్ ప్రాంత నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తొలిప్రేడ్ ఈ కార్యక్రమంలో యం



యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు, ప్రిన్సిపాల్ యాదగిరి రెడ్డి,అధ్యాపకులు సల్మా,సాహితీ, ఉమ,నిక్కత్, అంజూమ్,అమ్రీన్, సిబ్బంది బి.నాగేశ్వర రావు జి. నాగేశ్వర రావు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానం తో మరొకరి ప్రాణం కాపాడవచ్చు: సిఐ శివశంకర్

**కోదాడ అక్టోబర్ 24 క్రైమ్ మిర్రర్:** కోదాడ: పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమా లలో భాగంగా పోలీసు అమరవీరు ల త్యాగాల జ్ఞాపకార్థం శుక్రవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ హాస్పటల్ లో జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాలతో కోదాడ డిఎస్పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డి అధ్వర్యంలో మెగారక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని కోదాడ సిఐ శివశంకర్ ప్రభుత్వ ఆస్పటల్ సూపర్ డెంట్ దశరథ తో కలిసి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ పోలీసు అమరవీరు ల త్యాగాల స్మారకంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు పోలీసుల త్యాగాలు బలిదానాలను ప్రజలు గుర్తించాల ని శాంతి భద్రతల పరిరక్షణలో పోలీ సులతో భాగస్వామ్యం కావాలని తెలిపారు రక్తదానం ప్రా ణదానమని ప్రమాదాల బారిన ప డిన క్షతగాత్రులకు అత్యవసర స మయంలో ఎందరో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితి రాకుండా దాతలు ముందుకు వచ్చి పెద్ద ఎత్తున రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పటల్




సూపర్ డెంట్ దశరథ వైద్యులు లక్ష్మణ్ అభిరామ్ సుష్మ కోదాడ పట్టణ ఎస్సై సుధీర్ కుమార్ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, హాస్పటల్ సిబ్బంది పోలీస్, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు సీఐ చేతుల మీదుగా అందజేశారు

# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మంఖల్ పారిశ్రామిక వాడ...!





**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్ పారిశ్రామిక వాడలో పుట్టగొడుగుల్లా వెలిసిన ఆయిల్ కంపెనీలు ఎలాంటి నిబంధనలు పాటించకుండా నిబంధనలు గాలికి వదిలేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ యదేచ్ఛగా వ్యాపారాలు చేసుకుంటున్నారు. నిబంధనాల ప్రకారం కంపెనీల నుండి వచ్చే వ్యర్థ రసాయనాలను ఎస్ టి పి ట్యాక్ లో నిల్వ చేసి ట్యాంకర్లతో దూర ప్రాంతాలకు తరలించి అక్కడ వదిలేయాలి కానీ అలా చేయకుండా కంపెనీలు నుండి వచ్చిన కలుషితమైన నీరు,వ్యర్థమైన ఆయిల్ ను పైప్ లైన్ ద్వారా మహేశ్వరం వెళ్ళే ప్రధాన రోడ్డు పక్కనుండి వరదల పారూకుంటూ మంఖల్,తుక్కుగూడ నుండి వాగు ద్వారా రావిర్యాల పెద్ద చెరువులో కలుస్తున్నాయి.అలా కలుషితమైన నీరు పడుతుండగా మహేశ్వరం వెళ్ళే వాహనదారులు భరించలేని దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు.సమీపంలో ఉన్న ప్రజయ్ కౌంటీ విల్లలలో నివాసముంటున్న ప్రజలు దుర్వాసన,దోమలతో భరించలేక పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారికి ఫోన్ చేసిన స్పందించకుండ ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రావిర్యాల పెద్ద చెరువులో కలుషితమైన నీరు,రసాయనాలు కలవడంతో చెరువులోని నీరు కలుషితమై చేపలు చనిపోతున్నాయని గంగపుత్రులకు తీవ్ర నష్టం కలుగుతుందని గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గుంటి గణేష్ ఆరోపిస్తున్నాడు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కంపెనీల పై చర్యలు తీసుకోవాలని,లేనిచో కంపెనీలు మూసి వేసేవరకు న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ యదేచ్ఛగా వ్యాపారాలు చేస్తూ కోట్లు యజమానూలు దండుకుంటూ రోగాలు ప్రజలకు పంచుతున్న పలు కంపెనీల యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి: తిరుపతమ్మ

**కోదాడ అక్టోబర్ 24 క్రైమ్ మిర్రర్:** కోదాడ : అక్టోబర్ 25, 26వ తారీఖున హుజూర్ నగర్ పట్టణంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ శుక్రవారం పత్రికా ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టెన్త్ నుండి ఎంబీఏ వరకు చదివి,18-40సం.రాల మధ్య వయస్సు కలిగిన ప్రతి నిరుద్యోగి క్యూఆర్ కోడ్ ద్వారా తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.అలాగే తమ వెంట ఐదు సెట్లు రెన్యూమ్ లు పాస్పోర్ట్ ఫోటోలు తీసుకెళ్లాలని సూచించారు.ఈ జాబ్ మేళాలో పాల్గొంటే నిరుద్యోగులు ఉద్యోగం పొందే అవకాశం ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి లు ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అనేక రంగాలలో జిల్లాలో హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గాలను అభివృద్ధి చేయడానికి మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లు మొబైల్ యా ప్ ద్వారా లబ్ధిదారులు స్వీయ నమోదు చేసుకోవాలి

**ఆదిలాబాద్ :** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త మ నిర్మాణ వివరాలను మొబై ల్ యాప్ ద్వారా స్వయంగా న మోదు చేసుకునే అవకాశం క ల్పించబడిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శుక్రవా రం కలెక్టరేట్ సమావేశ మంది రంలో ఇందిరమ్మ ఇళ్లు, ఉపా ధి హామీ పథకం, మన బడి %-%మన నీరు, నర్సరీలు, ఆది కర్మయోగి, మొక్కల పెంపకం తదితర అంశాలపై అధికారు లతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా క లెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, లబ్ధిదారులు యాప్ ద్వారా ఫో టోలు అప్లోడ్ చేయడం, మా ర్కౌట్ వివరాలు నమోదు చే యడం, చెల్లింపుల స్థితి తెలు సుకోవడం వంటి సదుపాయా లు పొందవచ్చని చెప్పారు. ఏ వైనా సాంకేతిక సమస్యలు ఎ దురైతే సంబంధిత పంచాయ తీ కార్యదర్శి లేదా వార్డ్ ఆఫీస ర్ను సంప్రదించాలని సూచిం చారు. ఆధార్, పేరు తదితర వివరాలను ఆన్లైన్లో నమోదు చేసేముందుసరిచూసుకోవాలని లబ్ధిదారులకు సూచించా రు. యాప్ వినియోగంపై విస్తృ త ప్రచారం చేపట్టాలని ఎంపీ డీవోలు, పంచాయతీ కార్యద ర్శులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.అలాగే, పీప్ట్, ఎస్ టి లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ పంపిణీని వేగవంతం చేయడం తో పాటు గ్రైండింగ్, మార్కౌట్ ప్రక్రియలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.